తెరుచుకున్న పాఠశాలలు

- తొలిరోజు అరకొరగా విద్యార్థుల హాజరు
- విద్యా కానుక కిట్ల పంపిణీతో సందడి వాతావరణం

ప్రజాశక్తి - టెక్కలి

42 రోజుల వేసవి సెలవుల అనంతరం సోమవారం నుంచి పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ ఏడాది వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టడంతో, బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో చేరారు. పాఠశాలల ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుకల కిట్లను పంపిణీ చేశారు. దీంతో ఆ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మునిగిపోయారు. పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థుల హాజరు అరకొరగానే ఉంది. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈనెల 17వ తేదీ వరకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించడంతో, ఉదయం 7.30 గంటలకు తెరుచుకున్న పాఠశాలలు 11.30 గంటలకు మూసివేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టిన తర్వాత ఇళ్లకు విడిచిపెట్టారు.

పాఠశాలలో విద్యార్థుల సందడి

కార్పొరేట్‌కు ధీటుగా...

- ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన
- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- విద్యకు ప్రభుత్వం పెద్దపీట
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం, పొందూరు

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన చేయిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరు మండలంలోని కింతలి జెడ్‌పి హైస్కూల్‌లో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికం అడ్డం కాకూడదనే ప్రభుత్వం అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, విద్యా దీవన, వసతి దీవన వంటి పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. విద్యారంగ అభివృద్ధికి పటిష్టమైన చర్యలతో, విద్యార్థులకు చక్కని భవిష్యత్తు అందించే ప్రణాళికలతో ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. గతంలో పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచినా పాఠ్య పుస్తకాలు కూడా అందేవి కావని, పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు విద్యా కానుక కిట్లను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా ఇటీవల పదోతరగతి ఫలితాలలో కింతలి పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన కిల్లి జీవిత (588 మార్కులు)కు రూ.మూడు వేలు, బెండి హారిక (585 మార్కులు)కు రూ.రెండు వేలు, పూజారి హాసిని (583 మార్కులు)కు రూ.వెయ్యి నగదును స్పీకర్ సీతారాం అందించారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు, శ్రీకాకుళం సమగ్రశిక్ష సహిత విద్య జిల్లా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు ప్రథమ స్థానంలో నిలిచిన కిల్లి జీవితకు రూ.ఐదు వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఎల్.కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కె.రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బి.సునీల్ కుమార్, ఎంపిడిఒ వి.విశ్వేశ్వరరావు, ఎంఇఒలు పి.వి రామారావు, జి.శ్యామలరావు, హెచ్‌ఎం చింతాడ గోవిందరాజులు, వైసిపి మండల, పట్టణాధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, గాడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు : నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న స్పీకర్ సీతారాం

విద్యారంగానికి పెద్దపీట

విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం జెడ్‌పి హైస్కూల్‌లో జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలనే ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఒక ప్రభుత్వం తన పదవీ కాలం పూర్తి కాక ముందే సమాజంలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలుతో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రాష్ట్రాల కన్నా ముందంజలో ఉంచుతున్నామని, ఇవన్నీ ఓట్ల కోసం ఆశించి చేస్తున్న పనులు కావన్నారు. ప్రజలకు సంబంధించి వచ్చే ప్రతి సమస్యకూ వెంటనే స్పందించే వ్యవస్థను తీసుకొచ్చామని చెప్పారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 1.91 లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుకను పంపిణీ చేస్తున్నామని వివరించారు. జిల్లాకు సంబంధించి జగనన్న విద్యా కానుక కింద రూ.45 కోట్లు ఖర్చుయినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి టి.తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, ఎంపిపి అంబటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లను అందజేస్తున్న మంత్రి ధర్మాన, కలెక్టర్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మలేరియా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా మలేరియా నిర్మూలన, ఫ్రైడే డ్రైడే పై వైద్యారోగ్యశాఖ ప్రచురించిన పోస్టర్‌ను జెడ్‌పి సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశమున్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, అది ప్రతిఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

గ్రామాల్లో ఎక్కడా మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శు క్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడేను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నేటి బాలలే రేపటి పౌరులని, అటువంటి బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ యాజమాన్యాలను హెచ్చరించారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మికశాఖ ఆధ్వర్యాన నిర్వహించిన ర్యాలీని నగరంలోని ఎన్‌జిఒ హోం వద్ద కలెక్టర్ జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాల కార్మికులు తయారవుతున్నారని చెప్పారు. అటువంటి బాలలను గుర్తించి, పాఠశాలలకు వెళ్లి విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు.

మధ్యలో బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దసరా, సంక్రాంతి పండగల సెలవుల సమయాల్లోనూ కొంతమంది పిల్లలు బడి మానేస్తుంటారని, అటువంటి వారిపైనా ప్రత్యేక శ్రద్ధను కనబరిచి తిరిగి బడిలో చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బాలలు ఎట్టి పరిస్థితుల్లో చదువు మాని బయట ఉండకుండా, వారికి ఉజ్వల భవిష్యత్ అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో చేర్పించుకున్న వారు న్యాయపరంగా శిక్షార్హులన్నారు. షాపులు, చిన్నతరహా పరిశ్రమలు, పలు సంస్థల యజమానులు బాల కార్మికులతో పనులు చేయించుకోరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, ఉప కార్మిక కమిషనర్ ఎస్.డి.వి ప్రసాదరావు, సహాయ కార్మిక కమిషనర్ అజయ్ కార్తికేయ, సహాయ కార్మిక అధికారులు వై.శైలేష్ కుమార్, ఆర్.వి.వి శ్రీనివాసరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

14, 15న రక్తదాన శిబిరాలు

- రక్తదాతలు ముందుకు రావాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈనెల 14, 15 తేదీల్లో రెవెన్యూ డివిజన్ స్థాయిలో రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్‌క్రాస్, లయన్స్ బ్లడ్ సెంటర్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ సెంటర్, జెమ్స్ బ్లడ్ సెంటర్, పలాసలోని ప్రాణదాత బ్లడ్ సెంటర్, రాజాం జిఎంఆర్ కేర్ బ్లడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం రోజున శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వెనుకనున్న యువ శిక్షణా కేంద్రంలో, పలాస సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 15న టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రిలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం వల్ల ఇద్దరి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రోగులకు సరిపడా రక్తనిల్వలు లేవని, ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఆరోగ్యవంతులైన యువత ప్రతి ఆరు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల నూతన ఉత్తేజంతో ఉంటారని పేర్కొన్నారు.

జిపిఎస్‌తో ఉద్యోగులకు నష్టం

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - పొందూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్‌కు సంబంధించి తీసుకొస్తున్న జిపిఎస్ విధానం ఉద్యోగులకు నష్టదాయకమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. మండలం లోని పలు గ్రామాల్లో టిడిపి సానుభూతిపరుల కుటుంబాలను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడం తిప్పారని విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకులను ప్రలోభాలకు, బెదిరింపులకు గురిచేస్తూ ఉద్యోగులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని పొగడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తే, తీవ్ర అన్యాయానికి గురైన ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆలోచించేది టిడిపియేనని చెప్పారు. విభజన రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లోనూ రాష్ట్ర చరిత్రలో పిఆర్‌సిలో అత్యధికంగా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. ఆయన వెంట తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర భాస్కరరావు, టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, దండా రవికుమార్, చోళ్ల శ్రీనివాసరావు తదితరులున్నారు.

కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తున్న రవికుమార్

లేఅవుట్ వేసి పట్టాలు ఇవ్వడం లేదు

- పాలఖండ్యాం గ్రామస్తుల ఆవేదన
- కుట్టుమిషన్ల కోసం అదనంగా వసూలు చేస్తున్నారు
- 'స్పందన'లో గిరిజనుల ఫిర్యాదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

తమకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేసినా, తహశీల్దార్ పట్టాలు ఇవ్వడం లేదని జి.సిగడాం మండలం పాలఖండ్యాం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన బిసి, ఎస్‌సిల కోసం పాలఖండ్యాంలో లేవుట్ వేసినా తహశీల్దార్ పట్టాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. తమకు వెంటనే పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మందస మండలం యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటిసి)లో కుట్టుమిషన్ల పంపిణీ కోసం అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ గిరిజన ఐక్యవేదిక సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. గత నెల 30వ తేదీన 35 మంది గిరిజన మహిళలకు కుట్టుమిషన్లు ఇచ్చారని, ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.1500 వసూలు చేశారని చెప్పారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మహిళలకు తిరిగి డబ్బులు ఇప్పించాలని కోరారు. కెజిబివిల్లో అవుట్‌సోర్సింగ్ ప్రతిపాదికన పనిచేస్తున్న తెలుగు, ఇంగ్లీష్ అధ్యాపకులను అకస్మికంగా విధుల్లోకి రావద్దంటూ సోషల్ మీడియాలో వాయిస్ మెసేజ్‌లు రావడంపై మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగులతో కలిసి వినతిపత్రం అందించారు. డిఎస్‌సి ద్వారా ద్వారా రోస్టర్ పద్ధతుల్లో నియమితులై నాలుగేళ్లుగా కెజిబివిల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు పాఠాలను బోధిస్తున్నారని చెప్పారు. గతేడాది మాదిరిగా ఈ ఏడాదీ అగ్రిమెంట్ బాండ్లను సమగ్ర శిక్ష ఎపిసికి సమర్పించారని వివరించారు. ఇంతలోనే వారిని విధులకు హాజరు కావద్దంటూ ప్రిన్సిపాళ్లకు జిసిడిఒలు చెప్తున్నారని తెలిపారు. వీరిని ఇప్పటికిప్పుడు తొలగిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని, న్యాయం చేయాలని కోరారు.

'జగనన్నకు చెబుదాం'లో పది వినతులు పెండింగ్

జగనన్నకు చెబుదాంలో పది వినతులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. స్పందనలో వినతుల స్వీకరణ అనంతరం వినతుల పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్పందనలో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా సరైన పరిష్కారం చూపించాలన్నారు. స్పందన అర్జీలపై అలసత్వం చూపించకుండా వచ్చిన అర్జీలను చదివి, పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. స్పందన దరఖాస్తు పరిష్కారంపై దరఖాస్తుదారుడు సంతృప్తి చెందాడా? లేదా? అనే విషయాన్నీ సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారునికి ఫోన్ చేసి అడిగి తెలుసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి అర్జీలను స్వీకరించారు.

వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

కూచిపూడిలో అన్విత ప్రతిభ

ప్రజాశక్తి - బూర్జ

కూచిపూడి నృత్యంలో మండలంలోని కాళపర్తికి చెందిన బగాది అన్విత ప్రతిభ చాటింది. విజయవాడకు చెందిన ఇంటర్నేషనల్ కార్నటిక్ మ్యుజీషియన్, డాన్సర్స్ అసోసియేషన్ (ఐసిఎండిఎ) అంతర్జాతీయ స్థాయిలో ఆన్‌లైన్‌లో ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్యంలో అన్విత రెండో స్థానంలో నిలిచింది. జూనియర్స్ విభాగంలో 13 ఏళ్ల లోపు చిన్నారులకు ఈ పోటీలు నిర్వహించారు. అన్విత ఐదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు బగాది నాయుడు, సృజన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న అన్వితను పలువురు అభినందిస్తూ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

సంక్షేమ పథకాలు ప్రజల హక్కు

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం : సంక్షేమ పథకాలు అందుకోవడం ప్రజల హక్కు అని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని శాంతినగర్ రిమ్స్ రోడ్డు సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు చెప్తేనే పథకాలు అందేవని, ఇప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ముంగిటకు పథకాలు అందుతున్నాయని తెలిపారు. వ్యవస్థల్లో అవినీతి తుడిచిపెట్టుకు పోయిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విద్య, వైద్య రంగాల్లో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. సర్వజన ఆస్పత్రిలో 900 పడకలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న విపక్ష నేత చంద్రబాబు, తన 14 ఏళ్ల పాలనలో ఏ రంగాన్ని అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వం ఐదేళ్లలో 4,500 కిలోమీటర్ల రోడ్లు వేస్తే, వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో ఆరు వేల కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేసిందన్నారు. బిల్డింగ్స్ కడితేనే అభివృద్ధి కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగిన నాడే నిజమైన అభివృద్ధి అని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం దొరకాలనే ధ్యేయంతో సిపిఎస్‌ను రద్దు చేసి, జిపిఎస్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందే నాటికి బేసిక్ జీతంలో 50 శాతం పింఛన్ రూపంలో ఇస్తూనే, ఏడాదికి రెండు డిఆర్‌లు చెల్లించేలా జిపిఎస్‌ను రూపొందించినట్లు చెప్పారు. తొలుత బావాజీమఠం ప్రాంతంలో రూ.13.55 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు, కాలువల నిర్మాణాలను మంత్రి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, సాధు వైకుంఠరావు, మెంటాడ స్వరూప్, కోణార్క్ శ్రీను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చల్లా అలివేలుమంగ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మాదక ద్రవ్యాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ట్రాఫిక్ డిఎస్‌పి జి.ప్రసాదరావు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినం సందర్భంగా నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద సోమవారం మానవహారం నిర్వహించి అనంతరం సూర్యమహల్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు, పలు కళాశాలల విద్యార్థులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కెజిబివిల్లో పలువురు ప్రిన్సిపాల్స్ బదిలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కెజిబివిల్లో పలువురు ప్రిన్సిపాల్స్ బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన బదిలీల ప్రక్రియలో కోరుకున్న చోటుకు బదిలీ చేశారు. ఇప్పటివరకు ఇచ్ఛాపురం కెజిబివిలో ప్రిన్సిపల్‌గా ఉన్న పోలాకి లక్ష్మీదేవి కవిటికి, పాతపట్నం ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న అరుణ నాయుడుని సారవకోటకు బదిలీ చేశారు. రేగిడి ఆమదాలవలస ప్రిన్సిపల్‌గా ఉన్న బి.రోహిణిని వంగరకు కేటాయించారు.

సారవకోట ప్రిన్సిపల్ పి.శిరీషను ఆమదాలవలసకు బదిలీ చేశారు. వీరితో పాటు పలు సబ్జెక్టులకు సంబంధించి సిఆర్‌టిలు, పిఇటిలు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, అటెండర్లనూ బదిలీ చేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియను డిఇఒ తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్ నిర్వహించారు.

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT, BERHAMPUR(GM.)
C.P. No. 127/2020

G. Neelakantha --Petitioner
Vs.
Smt. G. Rajani --Respondent
To,
Smt. G. Rajani, W/o G. Neelakantha, At present residing C/o K.P. Urbasi (mother) Vill: Jagannathpuram (Colony), PO: Lodhaputi, PS:Ichhapuram Rural, Dist: Srikakulam (A.P).

NOTICE U/O.5, RULE-20 C.P.C.
Whereas the above named petitioner has filed a case U/sec.9 of Hindu Marriage Act praying for a decree of restitution of conjugal rights against you. Notices/summons issued to you several times but you failed to attend and there is reason to believe that you are keeping out of the way for the purpose of avoiding service. It is informed to you through paper publication to appear in the court in person or through advocate duly instructed on dt. **27-06-23 at 10.30 A.M**. in the forenoon to answer the claims.

Take notice that in default of your appearance on the date aforementioned the case will be heard and determined in your absence.Given under my hand and seal of the court this 06th day of May 2023.

JUDGE,
FAMILY COURT,
BERHAMPUR, GANJAM.

వేడుకలా విద్యా కానుక పంపిణీ

కవిటి : విద్యా కానుక కిట్లను అందజేస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం : కిట్లను పంపిణీ చేస్తున్న రాజ్యలక్ష్మి

ఆమదాలవలస : కిట్లను పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి గోవిందరావు

నౌపడ : కిట్లను అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- కవిటి

బడుగు బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగానే ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ తెలిపారు. బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యా కానుక కిట్లను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు-నేడు అనే బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ సొబగులు అందించిన ముఖ్యమంత్రి, అదే స్ఫూర్తితో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ ధనుంజయ మజ్జి, సర్పంచ్ బెండాళం శ్రీరాంప్రసాద్, ఎంపిటిసి దుద్ది సతీష్, ప్రధానోపాధ్యాయులు ఎస్.రామకృష్ణ ల్గొన్నారు.

కవిటిలో...

కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపియుపి పాఠశాలలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, దూగానపుట్టుగా ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దూగాన భద్రాచలం, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కాయ దమయంతి, జగతి, కరిణివానిపాలెంలో వైస్ ఎంపిపిలు పూడి నేతాజీ, కర్రి గోపయ్యలు విద్యా కానుక అందించారు.

రణస్థలం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే గొర్ల కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి రజని సాయికుమార్, వైస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగరావు, ఎంఇఒ త్రినాథరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు విద్యార్థులకు విద్యా కానుక పంపిణీ చేశారు. కాశీబుగ్గ సూదికొండ పాఠశాలలో కౌన్సిలర్ ప్రతినిధులు బడగల బాలచంద్రుడు, శిష్టి గోపి, అల్లుకోల పాఠశాలలో సర్పంచ్ ప్రతినిధి, మండల సచివాలయాల కన్వీనర్ దువ్వాడ రవి కుమార్, హెచ్ఎం మోహనరావు, రెంటికోట పాఠశాలలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, ఎస్ఎంసి చైర్మన్ హెచ్.మహేష్ కూడా విద్యాకానుకలను పంపిణీ చేశారు.

మందస : మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజ్ అధ్యక్షతన సర్పంచ్ జె.పురుషోత్తం, ఎంపిటిసి ఎ.అప్పన్న, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ వి.కళావతి, మార్పు ట్రస్ట్ చైర్మన్ మట్ట ఖగేశ్వరరావు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు.

ఇచ్ఛాపురం : మండలంలోని కె.శాసనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు జగనన్న విద్యాకానుకల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, సీడప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ చల్ల సుగుణ, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంసి చైర్మన్ బాబూరావు పాల్గొన్నారు.

రత్తకన్న మున్సిపల్ హైస్కూల్‌లో చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పావని కుమారి, కౌన్సిలర్లు తాడి జగన్నాయకులు, ఆదిరెడ్డి, కౌన్సిలర్ ప్రతినిధి బొబ్బిలి నరసింహులు, కంబాల భీష్మ, రాజు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాక మిటీ చైర్మన్ మధురరవాణి, ప్రధానోపాధ్యాయులు సత్తారు వేణీకుమారి, ఎంపిటిసి బెండి దేవయాని, నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ రౌతు జయమోహన్, చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ పంగ తవిటయ్య, ప్రధానోపాధ్యాయులు అనురాధ, అక్కవరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పొట్నూరు భూలక్ష్మి, బొప్పాయిపురం ప్రాదమిక పాఠశాలలో సర్పంచ్ గుజ్జు మోహన్‌రెడ్డి, పరశురాంపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కె.కామేశ్వరరావు, పాతనౌపడా ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దల్లి లోకేశ్వరరెడ్డిలు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు.

సంతబొమ్మాళి : మండలంలోని ఉమిలా ఎంపిపి పాఠశాలలో పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి ఎం.అప్పారావు, జగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ జోగి రాములమ్మ, గోవిందపురంలో సర్పంచ్ రెయ్య రామిరెడ్డి, నరసాపురంలో సర్పంచ్ దుక్క భూషణరెడ్డి, పాలతలగాంలో సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, కాపుగొదయ్యవలసలో సర్పంచ్ ప్రతి నిధి అంగ జనార్ధన్, పాతమేఘవరంలో సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సూరాడ రాజారావులు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మరువాడ మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు సూరాడ జోగారావు, ప్రధానోపాధ్యాయులు యు.డి.వి.ప్రసాద్, పద్మావతి పాల్గొన్నారు.

నందిగాం : నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లను రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి జడ్యాడ జయరాం, ఎంపిడిఒ శివప్రసాద్, ఎంఇఒ జి.నరసింహులు, విద్యా కమిటీ చైర్మన్ సనపల చిన్నారావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : స్థానిక ప్రభుత్వ పాఠవాలలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జెడ్‌పిటిసి దువ్వాడ వాణి జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ పగడాలమ్మ, ఎంపిపి ఆట్లా సరోజనమ్మ, ఉప సర్పంచ్ గండి విశ్వశాంతిరెడ్డి పాల్గొన్నారు.

ఆమదాలవలస : వంజంగి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను జెడ్‌పిటిసి బెండి గోవిందరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సింగుపురపు పార్వతీశం, ప్రధానోపాధ్యాయులు ఎన్.ఉషారాణి, ఉపాధ్యాయులు పూజారి రాధాకృష్ణ, రమణి, భాస్కరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.బాబూరావు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని తోటవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మామిడివలస ఎంపిటిసి గుమ్మడి రాంబాబు విద్యా కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దీపక్, పిఎంసి చైర్మన్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట మోడల్ స్కూల్‌లో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తడక యశోద, ఎంపిపి ఎన్.దాసు, బతకల మోహనరావు, తడక జోగారావు, నగిరి ప్రభావతి, ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక పాఠశాల లో సర్పంచి ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అప్పలరాజు, విద్యా కమిటీ చైర్మన్ నీలాపు లింగరాజు, దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మార్పు అశోక్ చక్రవర్తి, ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య, కమిటీ చైర్మన్ నారాయణరావు, జగన్నాథపురంలో హెచ్ఎం జయకృష్ణారెడ్డిలు జగనన్న విద్యా కానుకల కిట్లను పంపిణీ చేశారు.

మెళియాపుట్టి : మండలంలోని పెద్దమడి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బందపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, సర్పంచ్‌లు తెంబూరు ప్రసాదరావు, బి.పాపారావు, గూడ వసంతకుమారి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : మండలంలోని లఖందిడ్డి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకల కిట్లను ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయుడు, పేడాడ వెంకటరావు, శ్రీరాములు, మూల అప్పన్న, పైడి మోహన్ పాల్గొన్నారు.

రణస్థలం : కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పలాస : విద్యా కానుకలను పంపిణీ చేస్తున్న చైర్మన్ గిరిబాబు

సంతబొమ్మాళి : కిట్లను పంపిణీ చేస్తున్న జగన్నాయకులు

మందస : కిట్లను పంపిణీ చేస్తున్న హెచ్ఎం ఉమారాజ్

టెక్కలి రూరల్ : కిట్లను అందజేస్తున్న వాణి

ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని వంశధార నదితీరం నివగాం వద్ద ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంగరాపు సింహాచలం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నదిలో చేపడుతున్న ఇసుక తవ్వకాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి కాంట్రాక్టర్లకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో హద్దు, అదుపు లేకుండా ఇసుకను తవ్వుకుపోతున్నారని అన్నారు. అలాగే వరద గట్లను కూడా తవ్వుకుపోతున్నారని విమర్శించారు. వర్షాకాలంలో వరదలు సంభవిస్తే వ్యవసాయానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 20 అడుగులు లోతువరకు ఇసుక తవ్వకాలను చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ బోరు బావులు ఇంకిపోతున్నాయని అన్నారు.

ఇసుక తవ్వకాలను పరిశీలిస్తున్న సింహాచలం

ఇసుక తవ్వకాలు కొల్లగొడుతున్నా కనీసం ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జోక్యం చేసుకుని అధికార యంత్రాంగాన్ని కదిలించి చర్యలు తీసుకోవాలని, లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అప్పటికీ స్పందించకుంటే ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈయన వెంట ఎంపిటిసి మాజీ సభ్యులు బురడ నీలంనాయుడు, సింహాచలం, జయమ్మలు ఉన్నారు.

విద్యా వాలంటీర్‌కు జీతం అందజేత

నగదును అందజేస్తున్న హెచ్ఎం కళావతి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని డోకులపాడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న విద్యావాలంటీరు రేష్మకు ఒక నెల జీతం జనసేన కమిటీ సంఘం సభ్యు లు రూ.పది వేలు అందజేశారు. పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా పిఎంసి కమిటీ చైర్మన్ పల్లేటి మోహనరావు చేతులు మీదుగా ప్రధానోపాధ్యాయులు కళావతి ఈ మొత్తాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో యువకులు పాలుపంచుకోవాలన్నారు. వాలంటీరు జీతాన్ని ప్రతినెలా పాఠశాల నిర్వహణ కమిటీ, గ్రామస్తులు సహకారంతో సమకూరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన కమిటీ సంఘం సభ్యులు యుగంధర్, రిషి, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ఢిల్లీశ్వరరావు, దేవి, లావణ్య, తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బిసిల హక్కులను కాలరాస్తోంది

కోటబొమ్మాళి: వైసిపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసిందని, తరగతులకు కేటాయించిన కార్పొరేషన్లకు నిధులు లేక నీరసించిపోయాయని కళింగ కోమటి జిల్లా కన్వీనర్ బోయిన గోవిందం రాజులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కళింగ కోమటి బిసి సాధికార సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు, అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు కళింగ కోమిటిలను బిసిలో చేర్పించారని, దీంతో కళింగ కోమటి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఈ ప్రభుత్వమే కొనసాగితే బిసిలకు అధోగతి పాలు తప్పదని విమర్శించారు. నవరత్నాలు పేరుతో ప్రజలు నెత్తిన అప్పులు భారం మోపి మోసపూరిత కార్యాక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఇటీవల చంద్రబాబు ప్రకటించిన మేనేఫోస్టోతో ప్రజల భవిష్యత్‌కు భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కలగ జగదీష్, కళింగ కోమటి నాయకులు పల్లా శ్రీనివాస్, పోలాకి శ్రీనివాస్, సంతోష్‌కుమార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోవిందరాజులు

'ఉపాధి' పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న రత్నం బాలరాజు

వజ్రపుకొత్తూరు: ఉపాధి హామీ పనులతో కూలీలకు రక్షణ కలుగుతుందని అమలపాడు సర్పంచ్ దున్న రత్నం బాలరాజు అన్నారు. మండలంలోని అమలపాడులో ఉపాధి హామీ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఉపాధి హామీ పనులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కూలీలకు కనీస కూలి వచ్చేలా పనులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రూ.5 లక్షల అంచనా వ్యయంతో మల్లేసు తోట నుంచి దశమయ్య తోట వరకు చేపడుతున్న ఉపాధి పనుల్లో 64 మంది కూలీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కారాడ గిరిబాబు, సర్వేయర్ సోమేశ్వరరావు, క్షేత్ర సహాయకులు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు అర్హతే కొలమానం

ప్రజాశక్తి- ఆమదాలవలస

అర్హతే సంక్షేమ పథకాలకు కొలమానమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని నిమ్మతొర్లాడ పంచాయతీ పరిధిలోని మర్రి కొత్తవలస, నెల్లిపర్తి పంచాయతీలోని సిరిసింపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ పథకాల లబ్ధిని జమ చేస్తూ పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంతో ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ముఖ్య ధ్యేయమన్నారు. సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథరావు, సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజ, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల అభ్యున్నతి

జలుమూరు: నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, వైసిపి రాష్ట్ర పిసి మెంబర్ ధర్మాన పద్మప్రియ అన్నారు. మండలంలోని చల్లవానిపేట పంచాయతీ పరిధి పంగవానిపేట, చల్లవానిపేటలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరిస్తూ... ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, మండల కన్వీనర్ కనుసు సీతారాం, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షుడు పాగోటి రాజప్పలనాయుడు, చల్లవానిపేట ఎంపిటిసి పొన్నాన భారతి, తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఒ ఐ.వి.అప్పారావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

జలుమూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

తాగునీటిని కల్పించాలని వినతి

ఈ కార్యక్రమంలో పగవానిపేట గ్రామస్తులు ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. గతంలో తాగునీరు వచ్చేదని, రోడ్డు విస్తరణ పనుల్లో పైపులు తెగిపోవడంతో నీరు నిలిచిపోయిందని అన్నారు. దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే స్పందించి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చైతన్య కుమార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

మురళిని సన్మానిస్తున్న కళాకారులు

కళాకారులది ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి- సోంపేట

సమాజంలో సాంప్రదాయ కళాకారుల ది ప్రత్యేక స్థానమని, అందుకు కళాకారులంతా గర్వించాలని ఉత్కలాంధ్ర సాంస్కృతిక సేవా సమితి కోశాధికారి లాభాల విశ్వనాథం, అన్నారు. ముంబాయికి చెందిన ప్రముఖ నర్తకి రాధామోహన్ స్థానిక శ్రీనటరాజ నాట్యమండలి సంయుక్తంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రత్నాల మురళికి దుశ్శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయ నృత్య కలలను నేటి తరానికి అందజేస్తున్న నటరాజనాట్య మండలి వ్యవస్థాపకురాలు బిందు సేవలను అభినందించారు. ప్రతిఒక్కరూ సాంప్రదాయ నృత్య కలలను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రత్నాల శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

మెళియాపుట్టి : యువకుత క్రీడల్లో రాణించాలని టిడిపి నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని పరశు రాంపురంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.పది వేలు ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు మార్గాలు నడవకుండా క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగాలకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో దాసరి కేశవ్, ప్రసాద్, గణపతి, తలగణ మహేష్, లండ పవన్, వైకుంఠ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న గోవిందరావు

ఎస్‌పి స్పందనకు 50 వినతులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఎస్‌పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 50 వినతులు వచ్చాయి. ఈ వినతులను ఎస్‌పి జి.ఆర్.రాధిక స్వీకరించారు. స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేపట్టాలన్నారు. నిర్దేశించిన గడువులోగా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదుదారులకు హామీనిచ్చారు. కుటుంబ తగాదాలు ఐదు, సివిల్ అంశాలపై 15, చీటింగ్‌పై మూడు, ఇతర అంశాలపై 16, పాత ఫిర్యాదులు 16 వచ్చాయి. కార్యక్రమంలో ఎఎస్‌పిలు టి.పి.విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి. పాల్గొన్నారు.

ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

'వారాహి' పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిరణ్

ప్రజాశక్తి- టెక్కలి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 14 నుంచి వారాహి యాత్ర ప్రారంభమవుతుందని, దీనిని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో వారాహి యాత్ర పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఆధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమికి జనసేన కార్యకర్తలు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. పేద ప్రజలకు అండగా జనసేన కార్యక్రమాలు చేపట్టనుందని అన్నారు. సొంత జిల్లానే అభివృద్ధి చేయలేని సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు. నందిగాం మండల అధ్యక్షులు తడేలా చిరమజీవి, కొత్తూరు హరి, బొంగుపల్లి నాగ రాజు, వాసుపల్లి శివ, త్రివేణి, కుమారస్వామి పాల్గొన్నారు.

డి-పట్టా భూములపై హక్కు కల్పించాలి

ప్రజాశక్తి- నందిగాం

డి-పట్టా భూములపై దళితులకు పూర్తి హక్కు కల్పించాలని సమతా సైనిక్‌దళ్ జిల్లా సమన్వయకర్త చల్లా రామారావు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ వై.వి.పద్మావతిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పెద్దతామరపల్లి దళితుల తాత, ముత్తాల నుంచి డీ పట్టా భూములు ఆధీనంలో ఉన్నాయని, అప్పుడే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని అన్నారు. భూ రీ సర్వే నిర్వహించి దళితులకు పూర్తి హక్కు పత్రాలను అందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో పెద్ద తామరపల్లి సర్పంచ్ టి.దేవేంద్రరావు, పట్నాల పాపారావు, బసవల అప్పలరాజు, డొంక బాలరాజు, పి.కరువు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దళితులు

క్రైమ్ కార్నర్

వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్య

టెక్కలి రూరల్: మండలంలోని పాతనౌపడకు చెందిన ఇజ్జువరపు భీమారావు (46) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గుర్తించి హుటాహుటీన టెక్కలి జిల్లాటాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐ ఎల్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాశీబుగ్గలో...

పలాస : కాశీబుగ్గ అన్నపూర్ణ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఏజెంట్‌గా పనిచేస్తున్న సోయ్ బృందావన్ (45) తాను నిర్వహిస్తున్న కంపెనీ కార్యాలయంలోనే ఉరి పోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ జి.శ్రీనివాసరావు సోమవారం ఎలిపారు. ఈయన స్వగ్రామం ఒడిశా రాష్ట్రం కటక్. మృతుడికి భార్య శాంతిలత, కుమారుడు ఉన్నారు. రాత్రి 11 గంటల వరకూ భార్యతో సంభాషించినట్లు ఆయన సెల్‌ఫోన్‌లో ఆధారాలను పోలీసులు గుర్తించారు. అనారోగ్యంతో తరచూ బాధపడుతుండేవాడని స్థానికులు తెలిపారు. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదని అన్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పలాస : పలాస జాతీయ రహదారి మొగిలిపాడు రోడ్డులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైనట్లు కాశీబుగ్గ సిఐ జి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. రోడ్డు పక్క పొదల్లో మృతదేహం ఉన్నట్లు తమకు సమాచారం అందడంతో పరిశీలించామని అన్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

టిడిపి పూర్వ వైభవానికి కృషి

కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. కోటబొమ్మాళిలో పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల తో, నాయకులతో సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన చేస్తుంద ని, దీంతో ప్రతిఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, ఎంపిటిసి పట్ట సింహాచలం, మక్క లక్ష్మణరావు, వెలమల కామేశ్వరరావు, దేవాది సింహాద్రమ్మ, కోరాడ గోవిందరావు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

జి.సిగడాం : మండలంలోని జి.సిగడాం, సంతవురిటి ప్రభుత్వ బిసి బాలుర వసతిగృహాల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నామని సంక్షేమాధికారులు గుంటుక ప్రభాకర్, లోలుగు నూకరాజు వేర్వేరు ప్రకటనల్లో కోరారు. 5 నుంచి 9వ తరగతి చదువుకునేందుకు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. చక్కని వాతావరణంలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య, ఉచిత వసతి భోజన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ జిరాక్స్, తల్లి బ్యాంకు పుస్తకం, రేషన్ కార్డు, ఆదాయ, కులధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లలను సమర్పించాలని తెలిపారు.

ఇంత ఎండలో పాఠశాలలా?

సంతోష్ పట్నాయక్

కవిటి: రాష్ట్రంలో ఒకవైపు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటే, మరోవైపు పాఠశాలలు తెరవడం ఎంతవరకు సమంజసమని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని టిడిపి రాష్ట్ర యూత్ మీడియా కో-ఆర్డినేటర్ సంతోష్ పట్నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని పున్ణ సమీక్షించుకుని పాఠశాలలకు సెలవు ప్రకటించాలన్నారు. లేదంటే తరువాత జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చంచారు.

రెయ్యిపాడులో ఉత్సవాల సందడి

వజ్రపుకొత్తూరు : మండలంలోని రెయ్యిపాడులో గ్రామదేవత ఉత్సవాలు సందడి కనిపిస్తుంది. ఆదివారం రాత్రి గాంధమ్మకు పూజలు నిర్వహించి గ్రామంలోకి తీసుకొచ్చారు. మహిళలు వందలాదిగా తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు దశాబ్దాల అనంతరం గ్రామదేవత ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. సర్పంచ్ బచ్చల ధర్మారావు ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మద్దిల చిన్నయ్య, పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మద్దిల హరినారాయణ, మాజీ సర్పంచ్ సైని బాలాజీ ఎఎంసి డైరక్టర్ ఎం.ధనలక్ష్మి, మద్దిల తిరుపతిరావు, అంగ ప్రభాకర్, కొల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విత్తనాలను అందజేస్తున్న జెడ్‌పిటిసి యశోద

విత్తనాల పంపిణీ

సోంపేట : మండలంలోని పలాసపురం రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను జెడ్‌పిటిసి తడక యశోద, సర్పంచ్ తడక జోగారావులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర అధికారి జీవిత, స్థానిక రైతులు పాల్గొన్నారు.

113 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - వీరఘట్టం

స్థానిక సత్యసాయి మందిర ఆవరణలో సోమవారం నేత్ర వైద్య శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆప్తాల్మిక అధికారి ఎస్.జాక్సన్ ఎస్ 113 మందికి తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 52మందిని ఎంపిక చేసి శస్త్ర చికిత్సల కొరకు విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించారు. శ్రీకాకుళం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటరమణ, పిఎంఒ దుర్గారావు, ఆలయ కన్వీనర్ వి.విశ్వప్రసాద్, కె.సన్యాసినాయుడు, జి.మురళీకృష్ణ, పి.హరిబాబు, వరనరసింహులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు

శాసనసభ స్పీకర్ సీతారాం

మహిళకు మంచినీటి బిందెను అందిస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని దూసి పంచాయతీ నెల్లిమెట్టలో రూ.15 లక్షల అంచనాలతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 25 శాతం మహిళలు, వార్డు మెంబర్లు 50 శాతం వెనుకబడిన తరగతుల వారికి సభ్యులుగా అవకాశం కల్పించనున్నారని తెలిపారు. వీరికి అవసరమైన శిక్షణ ఇచ్చి తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి సమగ్ర వినియోగంపై దృష్టి సారించేలా చూడటమే దీని లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, సర్పంచ్ ప్రతినిధి చిగురుపల్లి దశరథ పాల్గొన్నారు.

సంకల్పం ఉంటే సాధించగలం

జయవర్ధన్‌కు ట్రిపుల్ ఐటి డైరెక్టర్ అభినందన

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

సంకల్ప బలం ఉంటే దేన్నైనా సాధించవచ్చని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. మండలంలోని ఎస్‌ఎం పురంలో గల శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో నిర్వహించిన మెగా ఇంటర్ యూనివర్సిటీ క్యాంపస్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఒంగోలు జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఆ జట్టులో వికలాంగ విద్యార్థి జయవర్ధన్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శన చేశాడు. గతేడాది కర్నాటకలో నిర్వహించిన వికలాంగ క్రికెట్ జాతీయ టోర్నీలోనూ జయవర్ధన్ మంచి బౌలింగ్ చేశాడు. ఈ నేపథ్యంలో ఆయన్ను డైరెక్టర్ అభినందించారు. అవసరమైన సహాయ సహకారాలను యూనివర్సిటీ అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, ఎఒ ముని రామకృష్ణ, డీన్ కె.మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, రఘుపతిరావు, సాగర్, పిఆర్ఒ మామిడి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

జయవర్ధన్‌ను అభినందిస్తున్న జగదీశ్వరరావు

నగదును అందజేస్తున్న సర్పంచ్ అప్పలనాయుడు

విద్యార్థికి నగదును అందజేస్తున్న సీతారామశర్మ

పలువురికి ఆర్థికసాయం

పలాస : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ధర్మపురి సీతారామ శర్మ (బోసుబాబు) అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం శ్రీసత్య సాయి విద్యా విహార్‌లో పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కొంచాడ హేమేష్‌కు ధర్మపురి సీతారామ శర్మ తండ్రి సూర్యనారాయణ, గురువు రఘురామ శర్మ జ్ఞాపకార్థం బాలమేధ పురస్కారంతో పాటు రూ.2016లు నగదు అందజేశారు. భవిష్యత్‌లో విద్యకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. కార్యక్రమంలో సత్యసాయి విద్యా విహార్ ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యాయులు రవిశంకర్, హృషీకేష్, రాజారావు, హేమలత పాల్గొన్నారు.

జి.సిగడాం : మండలంలో మధుపాంకు సిఎఫ్ చంద్రకళ చేసిన అవయవదానం ఎందరికో ఆదర్శంగా నిలిచిన విషయం తెలిసిందే. దీంతో తల్లిని కోల్పోయిన ఇద్దరు కుమార్తెను మేమున్నామంటూ డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులు, ఉద్యోగులు, స్థానిక యువత భరోసా కల్పించారు. మూడు రోజులుగా సుమారు రూ.2 లక్షలు సేకరించి ఇద్దరు ఆడపిల్ల పేరున పోస్టాఫీసులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాన్ని, రూ.5 నగదును సర్పంచ్ బోగాది అప్పలనాయుడు సోమవారం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ఆమదాలవలస

33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి టౌన్-1,2 పరిధిలోని ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 132/33 కెవి చిలకపాలెం నుంచి వచ్చే విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని అన్నారు. మెట్టక్కివలస, ఊసవానిపేట, అక్కివరం, పంతులుపేట, మన్నయ్యపేట, చింతాడ, నందగిరిపేట, రాగోలు, శిలగాం సింగువలస, సనపలవానిపేట, నాదానపురం, కంచరవానిపేట, లంకాం రైస్‌మిల్, బ్రిక్ ఇండస్ట్రీ, అలాగే ఆమదాలవలస ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని బి.ఆర్.నగర్, ఎంపిడిఒ కార్యాలయం, వెంగళరావు కాలనీ, కనుగులవలస, కుద్దిరాం, ఇండస్ట్రియల్ ఏరియా, రైల్వే డొమెస్టిక్ ఏరియా తదితర ప్రాంతాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని చెప్పారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

లావేరు : లావేరు మండల వ్యాప్తంగా మంగళవారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని ఎఇ వెంకటరమణమూర్తి ఒక ప్రకటనల తోలిపారు. చిలకపాలోం పరిధిలోని 132 కెవి సబ్‌స్టేషన్ మరమ్మతుల పనులు చేస్తున్న సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామని తెలిపారు.

పొందూరు: మండలంలోని పొందూరు, లోలుగు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామలకు మంగళవారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖ ఇఇ ఎస్.భయ్యన్నా యుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో పొందూరు, రాపాక, కోటిపల్లి, వి.ఆర్.గూడెం, తండ్యాం, మలకాం, లోలుగు, భాణాం, దల్లిపేట, బురిడికంచరాం, నందివాడ, కృష్ణాపురం గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఆయా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

27 నుంచి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- పలాస

ఈనెల 27 నుంచి 30 వరకు గుంటూరు నగరంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర రాజకీయ, సాంస్కృతిక సమ్మేళనం పేరుతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ కోరారు. పలాస-కాశీబుగ్గ మండల కేంద్రంలో సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నూతన పరిశ్రమలు రాకపోవడం, ఉన్న పరిశ్రమలు మూసివేయడం వల్ల ఉపాధి లేక అనేక మంది నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరు వాసుదేవరావు, కొన్న శ్రీనివాసరావు, ఎస్.వల్లభరావు, రాము పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న శంకర్

విలేకరి రక్తదానం

పలాస: పలాసకు చెందిన తేజేశ్వరి కాశీబుగ్గ ప్రయివేట్ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. ప్రస్తుతం ఆమెకు అనారోగ్యంతో బాధపడుతుంది. కాశీబుగ్గ సాయిరాజ్ శ్రీకృష్ణ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సమయంలో రక్తం అవసరం కావడంతో విషయం తెలుసుకున్న 6 టివి రిపోర్టర్ శంకర్ స్పందించి రక్తం దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. దీంతో తేజేశ్వరి కుటుంబ సభ్యులు, తోటి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శభాష్ శంకర్ అంటూ పలువురు అభిమానులు తెలిపారు.

సెలవుల్లో ఏం చేశారు..?

వీరఘట్టం : ఒక అడ్మిషన్ కూడా చేయలేదా? సెలవుల్లో ఏం చేశారు? క్యాంపెన్ నిర్వహించలేదా? అంటూ డిప్యూటీ డిఇఒ ఆర్.విజయకుమారి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. సెలవులకు ముందు, పున: ప్రారంభానికి ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ఎంత అని సిబ్బందిని ప్రశ్నించగా 101 మంది విద్యార్థులేనని తెలిపారు. ఈ సెలవుల్లో ఒక్క అడ్మిషన్ నమోదు చేయకపోవడంపట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. నాడు-నేడు పనులు కూడా పూర్తికాలేదని 50 రోజుల కిందట చూసినప్పుడు ఇలాగే ఉన్నాయని, ఇప్పుడు కూడా పనుల్లో మార్పు రాలేదని అన్నారు. పాఠశాల ఆవరణలోనే వంట గదిని పరిశీలించి ఈరోజు విద్యార్థులకు మెనూ ఏం పెడుతున్నారని నిర్వాహకులను అడగ్గా సమాధానం రాలేదు. వంటశాల వద్ద మెనూ చార్ట్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కోసినట్లు గుర్తించారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కిట్లను పంపిణీ చేశారు. వీరఘట్టం జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు సందర్శించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాల్సి ఉందని డిప్యూటీ డిఇఒ సిబ్బందిని ప్రశ్నించగా 234 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ 14 మంది విద్యార్థుల హాజరైనట్లు సిబ్బంది వివరణ ఇచ్చారు. శత శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జగనన్న విద్యా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మరడాన లక్ష్మి -కేశవరావు , ప్రధానోపాధ్యాయులు వి భాస్కరరావు ఎస్ సుంబ్రో, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.